కల్యాణి రాగము 65 వ మేళకర్తరాగము మిశ్రచాపుతాళము

ప. తల్లి నిన్ను నెఱనమ్మినాను వినవె ॥త

అ. ఎల్ల లోకముల కాధారమై యున్న నా ॥త

చ. ఆదిశక్తి నీవు పరాకు సేయక
ఆదరించుట కిది మంచి సమయము
గాదా సరోజభవాచ్యుత శంభునుత
పాద నీదు దాసానుదాసుడౌ నా ॥త

చ॥ దేవి నీదు సరిసమాన మెవరని
దేవరాజు మునులు నిన్ను పొగడగ
నావెత దీర్చి బిరాన వరాలొసగి
నన్ను బ్రోవ నీజాలమేలనే ॥త

చ॥ శ్యామకృష్ణ పరిపాలిని జనని
కామితార్థప్రద కంజలోచని
కౌమారిరాణి పురాణి పరాశక్తి
కామకోటి పీఠాధివాసిని ॥త